## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి


విద్యార్థులకు నగదు పురస్కారం అందజేస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో

సిరికొండ, జనవరి 18 : విద్యార్థులు పట్టుదల, ఉన్నత లక్ష్యంతో చదివితే మంచిస్థాయిలో స్థిరపడవచ్చని తహసీల్దార్ ఆర్.రవీందర్‌రావు అన్నారు. గత విద్యా సంవత్సరం (2023-24) ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్‌లో మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రావుట్ల గ్రామస్తుల సహకారంతో నగదు, సత్యశోధక్ పురస్కారాలను సత్యశోధక్ పాఠశాలలో శనివారం అందజేశారు. ఎస్సెస్సీలో 10/10 జీపీఏ సాధించి టాపర్లుగా నిలిచిన ఐదుగురు విద్యార్థులు జి.నిత్యశ్రీ, వి.భార్గవిరెడ్డి, కె.దామోదర్, టి.రితిక్(సత్యశోధక్ పాఠశాల), పి.అమూల్య (ఎంజేపీఆర్ఎస్ చీమన్‌పల్లి), ఇంటర్‌లో డి.దీప్తి(టీఎస్ఎంఎస్ సిరికొండ)కు నగదు పురస్కారం(ఒక్కొక్కరికీ రూ.ఐదువేలు) జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, స్కౌట్స్ అండ్ గైడ్ రాష్ట్ర ప్రతినిధి కె.సాల్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పంచరత్న కీర్తనలు ప్రీతికరమైనవి

సుభాష్‌నగర్, జనవరి 18 : నాదబ్రహ్మ త్యాగరాజస్వామి పంచరత్న కీర్తనలు సంగీత ప్రియులకు అత్యంత ప్రీతికరమైనవని ప్రిన్సిపాల్ రవీందర్‌రాజు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్ శ్రీ జ్ఞాన సరస్వతి సంగీత నృత్య పాఠశాలలో త్యాగరాజ స్వామి 178వ ఆరాధనోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా త్యాగరాజ స్వామి రూపొందించిన పంచరత్న కీర్తనలను కర్ణాటక సంగీత లెక్చరర్ డాక్టర్. స్వప్నరాణి పర్యవేక్షణలో విద్యార్థులు అలపించారు. కర్ణాటక సంగీతానికి త్యాగరాజ స్వామి చేసిన సేవలను కొనియాడారు. హిందూస్థానీ సంగీతం అసిస్టెంట్ లెక్చరర్ అనిత, జయప్రద, పద్మావతి, భరత్‌నంద, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం

డిచ్‌పల్లి, జనవరి 18 : మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి గ్రామానికి చెందిన చాకలి చీకటి మల్లవ్వ గతనెల 24న అనారోగ్యంతో మృతి చెందింది. రెండేండ్ల క్రితమే ఆమె భర్త లింబాద్రి కూడా మృతి చెందాడు. వీరికి వివాహమైన ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. చిన్న కూతురు అభిలాష భర్త చనిపోవడంతో తన కూతురుతో కలిసి తల్లి గారింట్లోనే ఉంటోంది. ఈ విషయాన్ని గమనించిన గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మిక సంఘం సభ్యులు రూ.22వేల 600 విరాళంగా జమచేసి శనివారం ఆ కుటుంబానికి అందజేశారు. సాయం అందించిన వారిలో గల్ఫ్‌కార్మిక సంఘం సభ్యులు జె.మురళి, శ్రావణ్‌కుమార్, రమేశ్, మల్లేశ్ యాదవ్, చిన్నలింబాద్రి, రూపేశ్, పర్సాద్, తులసీదాస్, అశోక్, భూమయ్య తదితరులున్నారు.

## వాహనదారులకు అవగాహన

ధర్పల్లి, జనవరి 18 : మండల కేంద్రంలో పోలీసుశాఖ ఆధ్వర్యం లో శనివారం వాహనదారులకు అవగాహన కార్యక్రమం చేపట్టా రు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ముగిసిన మున్సిపల్ సర్వసభ్య సమావేశం

### ఎంఐఎం, బీజేపీ కార్పొరేటర్ల నిరసన


కార్పొరేటర్లతో మాట్లాడుతున్న మేయర్ నీతూ కిరణ్

కంఠేశ్వర్, జనవరి 18 : మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో శనివారం మేయర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, డిప్యూటీ మేయర్ ఇద్రీస్‌ఖాన్, మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు హాజరయ్యారు. సమావేశంలో మేయర్ నీతూకిరణ్ మాట్లాడుతూ ఐదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని క్లుప్తంగా ప్రస్తావించి ఈ అభివృద్ధిలో భాగస్వాములైన మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, నగర ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీలు, ఎంపీ, కార్పొరేటర్లు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో 39 అంశాలను ప్రవేశపెట్టి సభ్యుల మద్దతుతో ఆమోదం పొందినట్లు తెలిపారు.

**వీధి వ్యాపారులను ఆదుకోవాలని ఎంఐఎం నిరసన..**

వీధి వ్యాపారులను ఆదుకోవాలని, వ్యాపారులకు సంబంధించి కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేయాలని ఎంఐఎం కార్పొరేటర్లు పట్టుబట్టారు. సమావేశంలో ఎటువంటి తీర్మానం చేపట్టకపోవడంతో మేయర్ ఛాంబర్ ఎదుట కూర్చొని మేయర్, అర్బన్ ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నగరంలో ఫుట్‌పాత్ ఆక్రమించుకుని అక్రమ నిర్మాణం చేపట్టి వ్యాపారాలు చేసిన వారిని పట్టించుకోవట్లేదు కానీ రోడ్డుపైన వీధి వ్యాపారం చేసే వారిపై అధికారులు తమ జులుం చూపిస్తున్నారని నిరసన తెలిపారు.

# ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

### - రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి


ఇందిరమ్మ మోడల్ ఇంటి కి భూమి పూజ చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

డిచ్‌పల్లి, జనవరి 18 : నాలుగేండ్లలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలకు 20వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించి అనంతరం మాట్లాడారు. జనవరి 26 నుంచి నాలుగు సంక్షేమ పథకాలకు సీఎం రేవంత్‌రెడ్డి అమలుకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

**గురుకుల పాఠశాలల్లో చేరండి..**

డిచ్‌పల్లి, జనవరి 18 : రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధారణ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు చేరాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డి సూచించారు. తన రూరల్ క్యాంప్ కార్యాలయంలో గురుకుల ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

**అర్హులైన ప్రతిఒక్కరికీ ఇల్లు ..**

జక్రాన్‌పల్లి, జనవరి 18 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇంటికి భూమిపూజ చేసి అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్‌తా రాచంద్‌నాయక్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి, ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనక రవి, తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో సతీశ్, ఏవో దేవిక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# 21న ఆశవర్కర్ల పాదయాత్రను జయప్రదం చేయండి

ఇందల్వాయి, జనవరి 18 : ఈనెల 21న ఆశవర్కర్ల పాదయాత్రను భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, ఫిబ్రవరిలో జరిగే రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశ కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేల ఫిక్సడ్ వేతనం నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలనేని డిమాండ్ చేస్తూ శనివారం ప్రభుత్వ దవాఖాన ఇన్‌చార్జి వైద్యుడికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కార్యదర్శి నూర్జహాన్, మండల ఆశ కార్యకర్తల అధ్యక్షురాలు స్వప్నతో కలిసి అందజేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న జిల్లా కేంద్రంలో రాజీవ్‌గాంధీ ఆడిటోరియం నుంచి కొత్త కలెక్టర్ కార్యాలయం వరకు మహా పాదయాత్ర ఉంటుందని, ఈ పాదయాత్రను ఆశవర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి


గోవర్ధన్‌ను అభినందిస్తున్న డీఈవో అశోక్ కుమార్

డిచ్‌పల్లి, జనవరి 18 : మండలంలోని సుద్దపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు అందె గోవర్ధన్ రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌లో ప్రథమ బహుమతి సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు జి.నరేశ్ శనివారం తెలిపారు. ఇటీవల మహబూబ్‌నగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్‌లో జిల్లా తరఫున పాల్గొన్న గోవర్ధన్ ప్రథమ బహుమతి సాధించాడన్నారు. పాండిచ్చేరిలో జరగబోయే దక్షిణ భారత స్థాయి సైన్స్ ఫేర్‌లో రాష్ట్రం తరపున పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌ను డీఈవో అశోక్ అభినందించి సత్కరించారు. పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## ఆటలతో శరీర దృఢత్వం

కంఠేశ్వర్, జనవరి 18 : పని విధానంలో పడి ఆట, పాటలకు దూరమైన పరిస్థితుల నుంచి బయట పడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. ఆటలతో శారీరక, మానసిక పునరుత్తేజానికి వీలు కలిగి శరీర దృఢత్వం చేకూరుతుందని తెలిపారు. జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ దినోత్సవాల్లో భాగంగా న్యాయవాదులు, న్యాయమూర్తుల క్రీడా కార్యక్రమాలను పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో శనివారం మొదటి రోజున న్యాయవాదుల క్రికెట్ పోటీలను లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జీ శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్‌బాబు, జూనియర్ సివిల్ జడ్జి హరికుమార్, బార్ ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్‌రావు, కార్యదర్శి సురేశ్, క్రీడల కా ర్యదర్శి పిల్లి శ్రీకాంత్, కోశాధికారి దీపక్, న్యాయవాదులు మానిక్‌రాజ్, కవితారెడ్డి, విఘ్నేశ్, రణధీశ్, రవిప్రసాద్, తుకారాం పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

వినాయకనగర్, జనవరి 18 : నిజామాబాద్ నగర శివారులోని వెంగల్‌రావునగర్ కాలనీలో శుక్రవారం అర్ధరాత్రి ఓ ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి, ఇంట్లోని వస్తువులు, వంట సామగ్రి దగ్ధమయ్యాయి. ముస్తాద్ బేగం ఇంట్లో వారి కుటుంబ సభ్యులు నిద్రిస్తుండగా ఒక్కసారి మంటలు అంటుకున్నాయి. దీంతో ఇంట్లో వారందరు లేచి బయటికి పరుగులు తీసిన్నట్లు తెలిపారు. అనంతరం ఫైర్ శాఖకు సమాచారం అందించగా సిబ్బంది ఘటన స్థలానిక చేరుకుని మంటలు ఆర్పేశారు. అయితే అప్పటికే ఇంట్లోని వస్తువులు, విలువైన పత్రాలు మంటలో కాలిపోయాయి. అనంతరం సంబంధిత ఆరో టౌన్ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి,దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

పొతంగల్, జనవరి 18 : ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. కొడిచర్ల గ్రామం నుంచి రాత్రి సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను తమకు అందిన సమాచారం మేరకు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి సంబంధిత అధికారులకు సమాచారం అందించినట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

## కుట్టుమిషన్ల పంపిణీ

ఖలీల్‌వాడి, జనవరి 18 : జిల్లా కేంద్రంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో పది మందికి కుట్టుమిషన్లు పంపిణీ చేసినట్లు అధ్యక్షుడు రాజేంద్రకుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానవ సేవే మాధవ సేవ అని, ప్రతి మనిషిలో దాతృత్వ గుణం ఉండాలన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పద్మ శ్రీనివాస్, గౌరీ శంకర్, సూర్యప్రకాశ్, రాంప్రసాద్, చంద్రశేఖర్, రంజిత్‌సింగ్, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గడ్డం వెంకట్‌రెడ్డి వర్ధంతి

ఖలీల్‌వాడి, జనవరి 18 : నగరంలోని అంబేద్కర్ కాలనీలోని హమాలీ యూనియన్ కార్యాలయంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ బాడీ సమావేశం నిర్వహించి గడ్డం వెంకట్‌రెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు పి.సుధాకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్య పద్మ హాజరై మాట్లాడారు. వెంకట్‌రెడ్డి జిల్లాలో సీపీఐ, ఏఐటీయూసీ కార్మిక సంఘాలు ఏర్పాటులో కీలక పాత్రపోషించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు భూమయ్య, ఓమయ్య, రాజేశ్వర్, రాజన్న, స్వరూపారాణి, శివురాం, అంజలి, రంజిత్, నర్సింగ్‌రావు, సాయిలు, రాందాస్, వెంకటేశ్వర్లు, సురేశ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

## సమావేశం విజయవంతం చేయాలి

కోటగిరి, జనవరి 18 : ప్రభుత్వ స్థలాలు, నిజాంసాగర్ కాలువ హద్దులు కబ్జాకు గురవుతున్నాయని, వాటి పరిరక్షణకు మండల కేంద్రంలోని ప్యాలెస్‌లో ఈ నెల 19 ఆదివారం ఉదయం 11 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామని, సమావేశాన్ని విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి విఠల్‌గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన కోటగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

## అర్హులకు ఇండ్లు పంపిణీ చేయాలి

రుద్రూర్, జనవరి 18 : ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ డిమాండ్ చేశారు. శనివారం వర్ని మండలంలోని కోటయ్య క్యాంప్‌లో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన మేకల మల్లేశ్, స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అర్హులైన వారికి ఇండ్లను అందజేయాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట సుశీల, గంగ, లక్ష్మి, ఎలీషా, మారుతి తదితరులు ఉన్నారు.

## గ్రామ కమాన్‌ను ఢీకొట్టిన లారీ

వినాయకనగర్, జనవరి 18 : నిజామాబాద్ రూరల్ పరిధిలోని ఖానాపూర్ గ్రామ ముఖద్వారం వద్ద నిర్మించిన కమాన్‌ను ఓ లారీ ఢీ కొట్టడంతో కమాన్ ధ్వంసమైంది. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో జరిగిన ఈ ఘటన వివరాలను రూరల్ పోలీసులు తెలియజేశారు. భారీ లోడ్‌తో వెళ్తున్న ఓ లారీ గ్రామంలోని స్వాగత కమాన్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కమాన్ ధ్వంసం కావడంతో పాటు లారీ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. దీంతో అతన్ని చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై గ్రామస్తుల ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీని అక్కడి నుంచి తరలిస్తున్న సమయంలో అదికాస్త పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి తగలడంతో స్తంభం ధ్వంసమై, గ్రామంలో కరెంట్ సరఫరాకు అంతరాయం కలిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

# జీఎస్టీతో ప్రజల నడ్డీ విరిచిన బీజేపీ ప్రభుత్వం

### బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి


చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవీపేట/ ఎడపల్లి, జనవరి 18: నవీపేట మండలంలో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి శనివారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 11ఏండ్లలో బీజేపీ ప్రభుత్వం జీఎస్టీతో ప్రజల నడ్డీ విరిచిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈనెల 26వ తేదీ నుంచి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసాను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండలంలోని శివతండాకు చెందిన జీవన్ అనే రైతు తనకు రుణమాఫీ కాలేదని తెలుపగా.. వివరాలు సేకరించి మాఫీ జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మోస్రా సాయారెడ్డి, గొడ్డి గోవర్ధన్ రెడ్డి, భగవాన్, కె.రాజేందర్‌కుమార్‌గౌడ్, శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, మూస, ప్రసన్న. రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎడపల్లిలోని వీఆర్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 71మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సుందర్శన్‌రెడ్డి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, తహసీల్దార్ ధన్వాల్, ఎంపీడీవో శంకర్‌నాయక్, జడ్పీ మాజీ వైస్ చైర్‌పర్సన్ రజితా యాదవ్, సొసైటీ చైర్మన్లు పోల మల్కారెడ్డి, సత్యనారాయణ, నాయకులు శంకర్‌నాయుడు, ఎల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ యువసేన కార్యవర్గం ఎన్నిక


నూతన కార్యవర్గ సభ్యులు వీరే..

వేల్పూర్ జనవరి 18: గౌడ యువసేన మండల కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.కిరణ్ గౌడ్ (అమీనాపూర్), ఉపాధ్యక్షుడిగా వి.ప్రవీణ్‌గౌడ్ (పడిగెల్), ప్రధాన కార్యదర్శిగా బి.రాజేశ్వర్‌గౌడ్ (వెంకటాపూర్) ఎన్నికయ్యారు.

## 'నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి'

శక్కర్‌నగర్, జనవరి 18: బోధన్‌లోని శక్కర్‌నగర్‌లో కొనసాగిన నిజాం చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బోధన్ పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫ్యాక్టరీ కార్మిక సంఘాల నాయకులు ఉపేందర్, రవిశంకర్ గౌడ్, ఎం.శ్రీనివాస్, బాలకృష్ణదాసు తదితరులు మాట్లాడారు. ఫ్యాక్టరీని మరో ప్రాంతంలో నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు ప్రచారం జరుగుతున్నదని, వెంటనే ఈ ఆలోచన విరమించుకోవాలన్నారు. ఫ్యాక్టరీ లేఆఫ్ అయిన డిసెంబర్ 2015 నుంచి కార్మికుల వేతన బకాయిలతో పాటు రావాల్సిన ఇతర బెనిఫిట్లను అందించాలని కోరారు.

## సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనులు

ఆర్మూర్‌టౌన్, జనవరి18: పట్టణంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో శనివారం నెలవారీ మరమ్మతు పనులు చేపట్టారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసేందుకు మరమ్మతులు చేపట్టినట్లు డీఈ రాజేశ్వర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈ కృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టీయూసీఐ పోస్టర్ల ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్, జనవరి 18: తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రెండో మహాసభలను విజయవంతం చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు ముత్తెన్న అన్నారు. పట్టణంలోని టీయూసీఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఈ సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు.

## మాజీ మంత్రికి నివాళి

మోర్తాడ్, జనవరి 18: ఉమ్మడి రాష్ట్ర అటవీ శాఖ మాజీ మంత్రి స్వర్గీయ మహిపాల్‌రెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా సొంత గ్రామమైన చౌట్‌పల్లిలోని మహిపాల్ రెడ్డి ఘాట్ వద్ద మాజీ ఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణ పూలు వేసి నివాళులర్పించారు. అంతకు ముందు ఆర్మూర్‌లో మహిపాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు మోహన్, శ్రీనివాస్, నరసింహరెడ్డి, రెంజర్ల గంగాధర్, చింతప్రవీణ్, సంతోష్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Bheemgal Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower: Gurijala Surendar** S/o Gurijala Ramulu, Age 37 Yrs, Occ:Business, R/o H.No. 6-78/1, Nyavanandi (V) Sirikonda (M), Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property of **Gurijala Girija.** The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE PROPERTY**

That the Open Plot No.40 lies in Survey No.404 (Ganga Nagar) Admeasuring total site area, 30'-0" X 42'-0" = 1260.00 Sq.Fts or 140.00 Sq.Yds or 117.05 Sq.Mts, property situated at Mailaram Village of Sirikonda Mandal, Dist:Nizamabad, Gram Panchayat Mailaram, Mandalparishad Sirikonda Zillaparishad Nizamabad, under the registration Sub Dist Bheemgal, Regn.Dist Nizamabad

**Bounded as below: North:** Plot No.39 **South:** Plot No.41, **East:** 20'-0" Wide Road, **West :** Plot No.47

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409


ధర్మారం(బీ)లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి వెంకటేశ్వర్‌రావు

డిచ్‌పల్లి/ బోధన్/ బోధన్ రూరల్/ కోటగిరి/ నందిపేట్, జనవరి 18: దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు వర్ధంతిని డిచ్‌పల్లి, బోధన్ పట్టణం, బోధన్ మండలం, కోటగిరి, నందిపేట్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిచ్‌పల్లి, బోధన్‌లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. బోధన్‌లో ఏర్పాటుచేసిన శిబిరంలో పలువురు రక్తదానం చేశారు. ఆయన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.


బోధన్‌లో నివాళులర్పిస్తున్న అభిమానులు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


కమ్మర్‌పల్లిలో చెక్కులను పంపిణీ చేస్తున్న నాయకులు

మోర్తాడ్/ బాల్కొండ/ ఆర్మూర్ టౌన్/ వేల్పూర్, జనవరి 18: కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో శనివారం చింతపద్మ, ఆదె రాజేశ్, సున్నపు గంగు, లాండేరి వైష్ణవి, సోమ నాగేశ్, గంగామణికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నాయకులు శనివారం అందజేశారు. మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలో పిప్పెర చిన్నగంగారాం, ఏలేటి ప్రశాంత్‌రెడ్డి, సాహే భూషణ్‌కు చెక్కులను స్థానిక నాయకులు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, నిమ్మ రాజేంద్రప్రసాద్, శేఖర్, గంగారెడ్డి, పాషా, కిషన్, ప్రతాప్, బ్రహ్మనాయుడు, నరేశ్, రవిశంకర్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండలో పలువురికి మంజూరైన చెక్కులను మండల నాయకుడు సంజీవ్‌గౌడ్ పలువురితో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆలూర్ మండలం ఆలూర్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా నాయకుడు బండారి యాదగిరి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. వేల్పూర్ మండలంలోని అక్లూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక నాయకులు పంపిణీ చేశారు.

## సమగ్ర వివరాలు సేకరించాలి


రాంపూర్‌లో అధికారులకు సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

బోధన్/ బోధన్ రూరల్/ ఎడపల్లి, జనవరి 18: సర్వేలో సమగ్ర వివరాలు సేకరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. బోధన్ పట్టణంలోని 11, 25వ వార్డుల్లో చేపడుతున్న సర్వేను ఆయన శనివారం పరిశీలించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులతో మాట్లాడాలని సూచించారు. బల్దియా మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు. బోధన్ మండలంలోని రాంపూర్, ఎడపల్లిలో చేపడుతున్న సర్వేను అదనపు కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా లబ్ధి చేకూరేలా చూడాలని అధికారులను ఆదేశించారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఇన్‌చార్జి డీఎల్పీవో మధుకర్, తహసీల్దార్ విఠల్, ఏవో సంతోష్ నాయక్, ఎడపల్లి ఎంపీడీవో శంకర్‌నాయక్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

I, **ERRA MOUNIKA** D/o. **ERRA LINGANNA** (Old Name) R/o. H.No.8-48, Pochammagally, Balkonda Proper and Mandal Dist. Nizamabad, T.S. Changed my name as **TEDDU MADHUMITHA W/o. TEDDU BALA KRISHNA** (New name)

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

### లెనిన్ శతవర్ధంతి సభ
## పోస్టర్ల ఆవిష్కరణ

శక్కర్‌నగర్/ మోర్తాడ్, జనవరి 18: లెనిన్ శతవర్ధంతి ముగింపు సభ వాల్‌పోస్టర్లను సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) బోధన్, మోర్తాడ్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేశ్ మాట్లాడుతూ.. ఈనెల 21న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లెనిన్ వర్ధంతి ముగింపు సభ సందర్భంగా ఆయన రచనలపై ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. సభను విజయవంతం చేయాలని కోరారు. బోధన్‌లో నాయకులు పడాల శంకర్, జి.సీతారాం, బి.సాయిలు, శంకర్, బి.నాగభూషణం, కె.భూమయ్య, పోశెట్టి, మోర్తాడ్‌లో పార్టీ మండల కార్యదర్శి కిషన్, నాయకులు దయాల్‌సింగ్, దర్శన్‌సింగ్, గోవింద్‌సింగ్, భూమన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

శక్కర్‌నగర్/ ఆర్మూర్, జనవరి 18: మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని బోధన్ ఎంవీఐ డి.శ్రీనివాస్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బోధన్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రయాణికులకు పలు సూచనలు చేశారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఆర్టీసీ డీఎం ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ.. బస్సుల్లో ప్రయాణించేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆర్మూర్ పట్టణ సీఐ రమేశ్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆర్మూర్ కొత్త బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లు, ప్రయాణికులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు.

## రిజర్వేషన్లు అమలుచేయాలి

నవీపేట, జనవరి 18: సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు, గాయకుడు, కవి, రచయిత మచ్చ దేవేందర్ అన్నారు. నవీపేటలో శనివారం మాదిగ చిందు కళాకారులతో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రిజర్వేషన్లు అమలు చేయకుంటే తెలంగాణ ఉద్యమం తరహాలో మరోసారి ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకారం రమేశ్, ఎంఎస్పీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసు నమోదు

రెంజల్, జనవరి 18: మండలంలోని ఓ గ్రామంలో స్థలం విషయంలో గొడవపడిన ముగ్గురిపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు బోధన్ ఏసీపీ శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఇంటి నిర్మాణ విషయంలో సావిత్రి అనే మహిళతో గొడవపడిన ముగ్గురిపై ఆమె ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఈ మేరకు విచారణ చేపట్టి, ముగ్గురిపై అట్రాసిటీ కేసు నమోదు చేశామన్నారు. రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వివరించారు.

## సర్వే పరిశీలన

ఏర్గట్ల, జనవరి 18: మండల కేంద్రం ఏర్గట్లలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల వెరిఫికేషన్ సర్వేను మండల ప్రత్యేకాధికారి, డీఎల్పీవో శివకృష్ణ శనివారం తనిఖీ చేశారు. సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బంది సూచించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి జాకీర్ తదితరులు ఉన్నారు.

## లీకేజీలకు మరమ్మతులు



పైప్‌లైన్‌కు మరమ్మతు చేయిస్తున్న అధికారులు

మోర్తాడ్, జనవరి 18: మిషన్‌భగీరథకు అడుగడుగునా లీకేజీలు అనే శీర్షికతో శనివారం నమస్తే తెలంగాణలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. మిషన్‌భగీరథ పైప్‌లైన్‌కు అమర్చిన నల్లా పైపుల వద్ద ఉన్న లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేశారు. మరమ్మతులు చేయడంతో వృథాగా పోతున్న నీటిని అరికట్టినట్లయ్యింది.

## చట్టాలపై అవగాహన అవసరం

శక్కర్‌నగర్, జనవరి 18: క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చట్టాలపై అవగాహన ఎంతో మేలు చేస్తుందని సీనియర్ న్యాయవాది సీహెచ్‌వీ హన్మంత్‌రావు అన్నారు. పట్టణంలోని మెప్మా కార్యాలయంలో లీగల్ సర్వీసెస్ యూనిటీ ఫర్ చిల్డ్రన్ కమిటీ ఆధ్వర్యంలో మెప్మా ఆర్పీలకు చట్టాలపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు చట్టాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ కో-ఆర్డినేటర్ మాధురి, మెప్మా అధికారి అంగడి శ్రీనివాస్, పారా లీగల్ వలంటీర్లు టి.పద్మాసింగ్, రమణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.